క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాగారం : మండలంలోని 33/11కేవీ ఫణిగిరి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఈ మహేంద్రకుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో సముచిత స్థానం కల్పించాలని గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గీత పని వారల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేగటి లింగయ్య, కొండ కోటయ్య, సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, అనంతుల చిన్న జానయ్య పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

నాగారం : మండల పరిధిలోని లక్ష్మాపురంలో లక్ష డబ్బులు, వేల గొంతులు గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తడమకమళ్ల నాగమల్లయ్య, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సుంకరి లింగయ్య, కార్యదర్శిగా చిప్పలపల్లి శ్రీను, కోశాధికారిగా మల్లేపాక యాకయ్య, సంయుక్త కార్యదర్శిగా కుంటపల్లి హరికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా కుంటపల్లి సుధాకర్, మల్లేపాక వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా చిప్పలపల్లి అయోధ్య, మల్లేపాక ఎలేందర్, కుంటపల్లి వంశీ, గిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లక్ష డప్పులు, వేల గొంతులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్, జిల్లా కళామండలి అధ్యక్షుడు ఎర్ర అనుదీప్, కళామండలి ట్రాన్స్‌జెండర్స్ నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి నిహారిక, మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, చిప్పలపల్లి సైదులు, మల్లేపాక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : జిల్లావ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్లతో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్‌బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటాచారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కళింగ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ బండి మల్లయ్య, పాండవుల లింగయ్య, బత్తుల జంపయ్య, బచ్చలకూరి లింగయ్య, గండమల్ల దయాకర్, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువ మరమ్మతు చేయించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : కొమ్మాలలో ఎస్సారెస్పీ 10ఎల్ కాలువ 3కి.మీ మేర ధ్వంసమై నీళ్లు రావడంలేదని, అధికారులతో మాట్లాడి కాలువను మరమ్మతు చేయించాలని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను హైదరాబాద్‌లో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పులిందర్‌రెడ్డికి నివాళి

భానుపురి : పులిందర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సీతారాంపురంలోని ఎర్ర జెండా స్తూపాల వద్ద పులిందర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడారు. పులిందర్ రెడ్డి డీవైఎఫ్ఐ నాయకుడిగా యువజన సమస్యల పరిష్కారం కోసం పనిచేశాడని తెలిపారు. మునగాల మండలం నరసింహులగూడెం సర్పంచ్‌గా ఎర్రజెండా నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, వట్టె ఎర్రయ్య, మాదగోని మల్లయ్య, పోతురాజు లక్ష్మి, సాధనాల శాంతా, చంద్రయ్య పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఆశయాలు సాధిస్తాం



సూర్యాపేట : గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరి : మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రఘునందన్‌రెడ్డి, తదితరులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

సూర్యాపేట : మహాత్మాగాంధీ ఆశయాలను సాధిస్తామని మహాత్మాగాంధీ సేవా సంస్థ అధ్యక్షుడు కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, చివ్వెంల మండల అధ్యక్షుడు వీరన్ననాయక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, మాజీ కౌన్సిలర్ బచ్చలకూర శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రాజేష్‌నాయక్, ఇస్తార్ అహ్మద్, కుందమల్ల శేఖర్, నాగుల వాసు, మల్లేష్, వెంకన్న, సాజిద్, దామోదర్‌రెడ్డి, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని తిరుమలగిరిలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, దూపటి రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, యాకూబ్‌నాయక్, బాబు, పాషా, లింగయ్య, మధు, నాని, సుమంత్, రవీందర్ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి కిరణ్‌కుమార్, కొండ బుచ్చిబాబు, గోగుల రాజు, కలకొండ రాంబాబు, కొండ సురేష్, యాసాని రోహిత్, కొండ కిశోర్, కలకొండ లక్ష్మణ్, కొండ నిక్షిత్, నవీల ధ్రువ్, కలకొండ శ్రీకాంత్, గోగుల రవి, గురువయ్య, నాగచారి, పుల్లయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో గాంధీజీ వర్ధంతిని గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, అజయ్‌కుమార్, సుదర్శన్, కొండ రాజు, రాజయ్య, భిక్షం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్‌ప్లేట్ తప్పనిసరి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేటటౌన్ : నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యాపేటలో కోర్టు చౌరస్తా వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ కనపడకుండా స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటివి చట్టరీత్యా నేరమని తెలిపారు. సరైన నంబర్ ప్లేట్ లేని 24 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

అర్వపల్లి : మంత్రి సీతక్క ఇచ్చిన హామీ మేరకు పేస్కేల్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఉపాధి హామీ సిబ్బంది రెండో రోజు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి సుధీర్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ బి. యాదమ్మ, సీహెచ్. నగేష్, నాగమణి, దీపిక పాల్గొన్నారు.

సెమ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

నూతనకల్ : ఈ నెల 11న నిర్వహించిన సెమ్స్ ఒలింపియాడ్ లెవల్ 1 పరీక్షలో మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి లెవల్ 2కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం అభినందించి మాట్లాడారు. మ్యాథ్స్ విభాగంలో 10 మంది, సైన్స్ విభాగంలో 12మంది, ఇంగ్లిష్ విభాగంలో 13మంది లెవల్ 2 పరీక్షకు ఎంపికైనట్లు తెలిపారు.

ఫుడ్ పాయిజన్ కారకులపై చర్యలు తీసుకోవాలి



విద్యార్థిని పరామర్శిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని గిరినగర్ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినుల ఫుడ్ పాయిజన్‌కు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఏఐఎస్ఎఫ్, గిరిజన శక్తి ఆధ్వర్యంలో గురువారం పరామర్శించి మాట్లాడారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు వేర్వేరు తరగతుల వారని, వారంతా ఎటువంటి బయటి ఆహార పదార్థాలు తినలేదని అన్నారు. విద్యార్థినులు బయటి సమోసాలు తినడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యిందని సంక్షేమ అధికారులు అంటున్నారని, అది పూర్తిగా అవాస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చామకూరి మహేందర్, వెంకటేష్ నాయక్, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై వైద్యసిబ్బంది ప్రతిజ్ఞ



అర్వపల్లి : ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది




నూతనకల్ : పీహెచ్‌సీలో..

అర్వపల్లి : గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో గురువారం స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్యసిబ్బంది ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారి కళమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు వస్రిత, వాణి, గౌతమి, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్‌లు సైదమ్మ, జ్యోతి, శకుంతల, నాగరాణి, విజయశాంతి, ఊర్మిళ, గిరిజ, ఆశ కార్యకర్తలు అరుణ, మనీల, కర్మిళ, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.


నూతనకల్ : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీహెచ్ఓ శరణ్‌నాయక్ అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 13 వరకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుష్టు వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తించి మందులు వాడినట్లయితే పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, లెప్రసీ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హెచ్ఈఓలు వెంకన్న, రవి, వైద్యసిబ్బంది చారి, సోమయ్య, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, వైద్యసిబ్బంది విమలమ్మ, అరుణకుమార్, రామచంద్రు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : టీజీఆర్ఎస్ పాఠశాలలో..



నాగారం : ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది

సంక్షిప్త సమాచారం

ఉచిత వైద్యశిబిరం

అర్వపల్లి : కొమ్మాలలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి సహకారంతో సూర్యాపేటలోని ఆర్వీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 200 మందికి వైద్యపరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అలుక ప్రేమ్‌కుమార్, బెల్లంకొండ భరత్, బెల్లంకొండ ప్రియాంక, రాంమూర్తి పాల్గొన్నారు.

పద్మశ్రీ ప్రకటించడంపై హర్షం

ఆత్మకూరు (ఎస్) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షణీయమని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకట రాములు అన్నారు. గురువారం రామన్నగూడెంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాల్వాయి వెంకటేష్, మల్లయ్య, దుర్గాప్రసాద్, సురేష్, జంపయ్య, సైదులు, పిచ్చయ్య, రాజు, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండా ఆంజనేయులు–హైమావతి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఐకమత్యంగా ఉండాలి

- జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ



జ్యుడీషియల్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి

చివ్వెంల : జ్యుడీషియల్ శాఖ ఉద్యోగులు కలిసిమెలిసి ఉండాలని జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి ఎం.శ్యామ్‌శ్రీ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జ్యుడీషియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దాసరి మధు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మరెడ్డి, శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, ఏపూరి సంజయ్ కుమార్, జునాయిడ్, ఎల్గూరి మహేష్, ప్రవీణ్, ఉమ, శ్వేతారెడ్డి, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవీ మాత శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

సూర్యాపేటటౌన్ : శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని నాలుగో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాసవీ మాత శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో బెంగుళూరుకు చెందిన రాండోలు బృందం, వాసవీ మాలధారణ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యక్రమానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమనరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మద్దిరాల : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

మద్దిరాల : సీజనల్ వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. హాస్పిటల్‌లోని మెడిసిన్‌ను, ఇతర స్టాక్‌లను పరిశీలించారు. ఫార్మసిస్ట్ సస్పెన్షన్‌కు గల కారణాలను డాక్టర్ అమూల్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య మాట్లాడుతూ ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని, తగిన సిబ్బందిని కేటాయించాలని డీఎంహెచ్ఓని కోరారు. అనంతరం డీఎంహెచ్ఓ పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

నూతనకల్ : వైద్యసిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను, మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, సీహెచ్ఓ శరణ్‌నాయక్, స్టాఫ్‌నర్సు లక్ష్మి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ తుంగతుర్తిలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిశోర్‌కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రఘునందన్‌రెడ్డి, ఎస్ఏ రజాక్, దావుల వీరప్రసాద్, మల్లయ్య, ఉప్పలయ్య, కల్లట్లపల్లి శోభన్‌బాబు, విష్ణువర్ధన్‌రెడ్డి, దొంగరి శ్రీను, తడకమల్ల రవికుమార్, గోపగాని శ్రీను, తునికి సాయిలు, తునికి లక్ష్మి, వెంకన్న, మట్టపల్లి శ్రీశైలం, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌నాయక్, మల్యాల రాములు, జటంగి రవి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటటౌన్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి

సూర్యాపేటటౌన్ : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేతగాని హామీలు ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైవీ పెరుమాళ్ల అన్నపూర్ణ, పుట్టా కిషోర్, ఆకుల లవకుశ, జీడి భిక్షం, గండూరి కృపాకర్, బూర బాలసైదులుగౌడ్, ఉప్పల ఆనంద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం



లక్ష్మాపురంలో ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నాలుగు పథకాల అమలుకు కోసం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామాన్ని ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడారు. ఏడాదిలోనే పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, బయ్యం వెంకన్న, పసుపులేటి వెంకట్‌రెడ్డి, గండెల ఉపేందర్, మల్లేపాక యాకయ్య, వెంకటయ్య, లింగయ్య, పొదిల నరేష్, ఎస్‌కె.వలీ, అక్బర్‌పాష, నరేష్, శ్రీను, అంజయ్య, వెంకన్న, సైదులు, లింగయ్య, మధుసూదన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

చివ్వెంల : కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన చివ్వెంల మండల పరిధిలోని లక్ష్మణ్‌నాయక్ తండా శివారులో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. తాళ్లఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన పలువురు కూలీలు మోతె మండలంలో ఆటోలో కూలీకి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో లక్ష్మణ్‌నాయక్ తండా శివారులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద కుక్క అడ్డురావడంతో ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న తాళ్లఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన తుమ్మల సైదమ్మ, బోర ధనలక్ష్మి, చవగాని ఆదిలక్ష్మి, కప్పల త్రివేణి, యల్క సంధ్య, యల్క జ్యోతి, బోర లక్ష్మమ్మ, ఆటో డ్రైవర్ బయ్య నరేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. ఆటోలో 15 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతు



వరి కంకులను చూపిస్తున్న రైతు వెంకన్న

పెన్‌పహాడ్ : అధిక దిగుబడులు.. ఎక్కువ ధర పొందాలని ఆశించి ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతును నకిలీ విత్తనాలు నట్టేట ముంచిన సంఘటన మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బాధిత రైతు గజ్జి వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని ఓ సీడ్స్ దుకాణంలో వెంకన్న ఇటీవల సన్నరకం వరి విత్తనాలు (చింట్లు) కొనుగోలు చేశాడు. అయితే తనకున్న 5ఎకరాల 20గుంటల వ్యవసాయ భూమిలో సాగు చేసి లాభాలు పొందాలనుకున్న రైతును నకిలీ విత్తనాలు నట్టేట ముంచాయి. వరి నాటిన 45రోజులకే పొట్ట దశకు వచ్చి కంకులు వేయడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి పెట్టుబడులు కూడా వెళ్లని పరిస్థితి నెలకొందని రైతు వాపోయాడు. 90రోజులకు వరి పంట పొట్ట దశకు వచ్చి ఈనాల్సి ఉండగా ముందస్తుగానే కంకులు వేయడంతో పంట దెబ్బతింటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా వరి పంటను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన హెచ్‌పీసీఎల్ వర్కర్ గండికోట తిరపతయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని హెచ్‌పీసీఎల్ సిబ్బంది పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.18వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది వీరబాబు, కుంభం వెంకన్న, కళబోయిన వెంకన్న, వీరస్వామి, దావీద్, రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కుల హత్యలను ఖండించాలి

తుంగతుర్తి : రాష్ట్రంలో జరుగుతున్న కుల దురహంకార హత్యలను ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం అన్నారంలో వడ్లకొండ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పల్లా సుదర్శన్, దేవరకొండ యాదగిరి, సులేమాన్, చంద్రయ్య పాల్గొన్నారు.

పరువు హత్య నిందితులను శిక్షించాలి

నాగారం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడైన వడ్లకొండ కృష్ణను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిప్పలపల్లి ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రేమ వివాహం చేసుకున్నాడనే నెపంతో పరువు హత్యకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి యాదగిరి, కన్నెబోయిన లింగమల్లు, ఎల్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.